

చాముండేశ్వరీ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ నర్సింహయాదవ్

ఘనంగా చాముండేశ్వరీ దేవి వేడుకలు

ఓల్డుబోయినపల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి డివిజన్ హస్మత్‌పేట కోయబస్తీలోని శ్రీ చాముండేశ్వరీ ఆలయ 9వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లను శాలువా, పూలమాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ సెక్రెటరీ హరినాథ్, నాయకులు నర్సింగ్‌రావు, మట్టి శ్రీనివాస్, అశోక్, విక్రమ్, కమల్, గణేష్, రాములు, నర్సింహ, చాముండేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ నాయకుడు విశ్వేశ్వరరావు మృతి



బందా విశ్వేశ్వరరావు (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ నాయకుడు బందా విశ్వేశ్వరరావు (69) అనారోగ్యంతో సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లోని నాయకులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలి వచ్చారు. విశ్వేశ్వరరావుకు హర్యాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా.కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావుతో పాటు రాష్ట్ర నాయకులతో సంబంధాలు ఉన్నాయి. తొలి నుంచి బీజేపీలోనే ఉంటూ కేపీహెచ్‌బీ ప్రాంతంలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలను తన సొంత డబ్బుతో చదివించి విద్యాదాతగా పేరు సంపాదించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు, కుమార్తె అమెరికా నుంచి రావాల్సి ఉంది. దీంతో బుధవారం ఈఎస్ఐ హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.



పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు

కోడి పందాలు ఆడుతున్న ఆరుగురి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలో గల బాల్‌రెడ్డితోటలో కోడిపందాలు ఆడుతున్న ఆరుగురిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రెండు కోళ్లు, కత్తులు, రూ.26,940 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం దేవరయాంజాల్‌లోని ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలోని బాల్‌రెడ్డితోటలో కొందరు కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూడగానే ముగ్గురు పారిపోయారు. ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారంతా ఏపీలోని తణుకు, పాలకొల్లు ప్రాంతాల నుంచి కోళ్లు, కోడికత్తులు కొనుగోలు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది.

దంచికొడుతున్న ఎండలు.. నిర్మానుష్యంగా రోడ్లు



ఖాళీగా దర్శనమిస్తున్న రోడ్డు

కూకట్‌పల్లి, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు ఎండల తీవ్రత అధికమవుతోంది. భానుడి భగభగలతో ప్రజలు రోడ్ల పైకి వచ్చేందుకు జంకుతున్నారు. సోమవారం వేడిమి అధికంగా నమోదు కావడంతో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్న వారు తప్ప ఎవరూ బయటకు రాకపోవడం కన్పించింది. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అత్యవసరమైతే తప్ప ప్రజలకు బయటకు వెళ్లొద్దని, ఎండ వేడిమి వల్ల అనారోగ్యాలకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు.



బాలనాగమ్మ నాటకంలో రంగస్థల నటుల అభినయం

ఆకట్టుకున్న బాలనాగమ్మ నాటకం

బంజారాహిల్స్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఫిలినగర్‌లోని ఫిలించాంబర్ రామానాయుడు కళామండపంలో ఉగాది నాటకోత్సవాలు కొనసాగుతున్నాయి. పొత్తూరి వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ నాటకోత్సవాల్లో సోమవారం ఉయ్యూరుకు చెందిన శ్రీదేవి కళా నాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన బాలనాగమ్మ జానపద నాటకం ఆకట్టుకుంది. ఈ నాటకంలో బాలనాగమ్మగా వీరమణి, కార్యవర్ధిగా సోమర ఎర్రస్వామి చౌదరి, ఫకీర్‌గా జెట్టి సాంబశివరావు, పులిరాజుగా ముత్యాల నాగేశ్వర్‌రావు, సంగుగా ఇంద్రజ, తిప్పడుగా ఈగ నాగేశ్వర్‌రావు, లచ్చిగా మనుప్రియ, జంగమ దేవరగా రాధాకృష్ణ నటించగా వీరికి హార్మోనియం సీహెచ్ నాగేశ్వర్‌రావు, డోలక్‌గా రామకృష్ణ సహకారం అందించారు. రంగస్థల కళాకారులను ప్రోత్సహించడంతో పాటు నేటితరం యువతకు, సినీ ప్రేమికులకు రంగస్థల నాటికలను పరిచయం చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సుబ్బారావు తెలిపారు. ఫినిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్, చుక్కపల్లి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



హైదర్‌నగర్ ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు



ఆస్‌బెస్టాస్‌కాలనీలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



ఫతేనగర్: రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్

ఈద్ ఉల్ ఫితర్

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు.. ఈద్గాలలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, అల్లాపూర్, ఫతేనగర్, ఓల్డుబోయినపల్లి, బాలానగర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్-ముబారక్ అంటూ ఒకరినొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కూకట్‌పల్లి జమామసీద్, కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-1, నాలుగోఫేజ్‌ల్లోని మసీదులు, రంగారెడ్డినగర్, మూసాపేట ఈద్గాలకు ముస్లింలు ఉదయం 8గంటలకు చేరుకున్నారు. మతపెద్దలు ఖురాన్ బోధనలు వినిపించారు. కూకట్‌పల్లి నియోజవర్గంలో రంజాన్ వేడుకల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం ఇంట్లో, ఫతేనగర్‌లో మైనార్టీ నాయకులు అబ్దుల్ మాలిక్ నివాసంలో జరిగిన రంజాన్ వేడుకలకు కృష్ణారావు హాజరై వారి ఆతిథ్యం స్వీకరించారు. అంతకుముందు కార్పొరేటర్ దంపతులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో వీరారెడ్డి, అయిలయ్య, పిల్లి తిరుపతి, సయ్యద్ రియాజ్, నరసింహ, జ్ఞానేశ్వర్, నాగుల సత్యం పాల్గొన్నారు. ఆస్‌బెస్టాస్ కాలనీలో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణరావు, హైదర్‌నగర్‌లో కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లోని ఈద్గాలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఫతేనగర్‌లో కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, ఓల్డుబోయినపల్లిలోని వల్లభ్‌నగర్ ఈద్గాలో కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్‌లు పాల్గొని ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి జమామసీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ షమీమ్, ఉపాధ్యక్షుడు జావిద్ పాషా, ప్రధానకార్యదర్శి సయ్యద్ ఫయాజ్, కోశాధికారి సయ్యద్ అజార్, సభ్యులు నజీర్, సాధిక్, జావిద్, ఆస్‌బెస్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేశ్, ప్రధాన కార్యదర్శి హుస్సేన్, కాలనీవాసులు రఫీక్, దీపక్, బీఆర్ఎస్ నాయకులు కంచి భిక్షపతి, భాగయ్య, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యదర్శి మహ్మద్ ఖాజా నివాసంలో ఏర్పాటు చేసిన విందుకు కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు ఖాజా ఇచ్చిన ఇఫ్తార్ విందుకు పార్టీ వాణిజ్య, యువజన విభాగం నాయకులు దారం సతీశ్‌గుప్త, మొగడంపల్లి కిరణ్‌గుప్త, ఎలిజాల యాదగిరి హాజరయ్యారు.



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ ఈద్గాలోని ప్రార్థనల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

విందుకు టీపీసీసీ ప్రతినిధి హాజరు

అల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రంజాన్ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొయినుద్దీన్ ఇచ్చిన విందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరీ సతీశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ ప్రతినిధి సత్యం శ్రీరంగంకు మొయినుద్దీన్ పూలమొక్క అందజేశారు. వారి వెంట కూకట్‌పల్లి బీ-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఓబీసీ సెల్ చైర్మన్ తూము వినయ్, సుంకన్న, దేవ సహాయం, మస్తాన్‌రెడ్డి, బాలరాజు, నరసింహ, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాశ్, శేఖర్, కొమ్ము బాబురావు, శ్రీధర్‌చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు ఉన్నారు.



పీసీసీ ప్రతినిధి సత్యం శ్రీరంగంకు పూలమొక్క అందజేస్తున్న అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొయినుద్దీన్



కూకట్‌పల్లి జమామసీద్ వద్ద వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు



బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్యదర్శి మహ్మద్ ఖాజ ఏర్పాటు చేసిన విందుకు హాజరైన ఆవుల రవీందర్‌రెడ్డి



వల్లభ్‌నగర్ ఈద్గాలో శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- భార్య, ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు
- బస్సును ఓవర్‌టేక్ చేస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టి..



చర్లపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం



మృతి చెందిన పుల్లారావు (ఫైల్)

కుషాయిగూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బస్సును ఓవర్ టేక్ చేస్తూ వేగంగా దూసుకు వచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న ఓ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో కుటుంబ యజమాని అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యా పిల్లలు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. చర్లపల్లిలో నివసించే కొండెపాటి పుల్లారావు(32) ప్రైవేటు ఉద్యోగి. సోమవారం సాయంత్రం భార్య మల్లీశ్వరి(30), కుమారులు రుత్విక్(8), రాజేష్(6)లో కలిసి అశోక్‌నగర్ నుంచి చర్లపల్లి వైపు వస్తున్నాడు. మార్గమధ్యలో చర్లపల్లి నుంచి అశోక్ నగర్ వైపు వెళ్తున్న ఇన్నోవా కారు ముందు ఉన్న బస్సును ఓవర్‌టేక్ చేస్తూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో పుల్లారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సులో గాయపడ్డ ముగ్గురినీ గాంధీ ఆస్పత్రికి తరలించగా, ప్రాణాపాయ స్థితిలో వారు చికిత్స పొందుతున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేస్తామని పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

రోడ్డు దాటుతుండగా..

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్‌కు చెందిన మహేందర్ చౌదరి(34) 20 రోజుల క్రితం ఉపాధి కోసం కొంపల్లి మున్సిపల్‌లోని గార్డెన్ హౌసింగ్ సొసైటీ సమీపంలో నివాసం ఉంటూ, మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఆదివారం తన స్నేహితుడు లాలూచౌదరితో కలిసి సరుకులు తీసుకురావడానికి కొంపల్లికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లడానికి జాతీయ రహదారి దాటుతుండగా ఓ కారు మేడ్చల్ నుంచి సుచిత్రా వైపు అతివేగంగా వచ్చి మహేందర్‌చౌదరిని ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయాలై, రక్త రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితుడు లాలూచౌదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

సైబరాబ్యాడ్

●ట్రాఫిక్ జామ్‌లతో తీవ్ర ఇక్కట్లు ● నగర నలుమూలల నుంచి ఉద్యోగుల రాకపోకలు

హైదరాబాద్ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని జరుగుతున్న అభివృద్ధిని వికేంద్రీకరించాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా అభివృద్ధి అంటే కేరాఫ్ ఐటీ కారిడార్ అన్నట్లుగా మారింది. హైటెక్ సిటీ అంటే ఐటీ, ఐటీఈఎస్ కార్యాలయాలకు కేంద్రం. కాలక్రమేణా ఐటీ కార్యాలయాకు తోడు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కార్పొరేట్ సంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రులు, స్టార్ హోటల్స్, కార్పొరేట్ విద్యా సంస్థలు, చివరకు ఫార్మా కంపెనీల ప్రధాన కార్యాలయాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే 90 శాతం కార్పొరేట్ కంపెనీల ప్రధాన కార్యాలయాలన్నీ ఐటీ కారిడార్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో 10 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులు సైబరాబాద్‌కు వచ్చి వెళుతుంటే మిగతా కార్పొరేట్ సంస్థల్లో పనిచేసే వారు సైతం లక్షల్లోనే ఉద్యోగాలకు కోసం నగరం నలుమూలల నుంచి ఐటీ కారిడార్‌కు వచ్చివెళుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ అభివృద్ధి అంటే కేరాఫ్ వెస్ట్ హైదరాబాద్‌గా పేర్కొంటారు. అలాంటి వెస్ట్ హైదరాబాద్ మొత్తం సైబరాబాద్‌లోనే ఉంది. ఇలా అన్ని రంగాల్లో పనిచేసే ఉద్యోగులకు తోడు ఆ ప్రాంతంలో ఉన్న నివాసం ఉండే వారితో సైబరాబాద్‌కు ట్రాఫిక్ ముప్పు ఏర్పడింది. సైబరాబాద్‌లో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నామంటూ ఐటీ ఉద్యోగులు సోషల్ మీడియా వేదికగా ప్రస్తావిస్తూనే ఉన్నారు.

సవాలుగా మారిన మౌలిక వసతుల కల్పన

ఇక్కడ పెరుగుతున్న జనసాంద్రతతో సవాళ్లు ఎదురవుతున్నాయి. అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతుల కల్పన చేపడితే ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అవకాశం కలుగుతుంది. కానీ ఇక్కడ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు నిరంతరం ఒత్తిడికి గురవుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించడానికి అధికారులు కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నా, ట్రాఫిక్ పరంగా లోటే కనిపిస్తోంది. ఉదాహరణకు కోర్ హైదరాబాద్ ప్రాంతం నుంచి ఐటీ కారిడార్‌కు వచ్చేందుకు గత ప్రభుత్వం నిర్మించిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జీ ప్రధాన రహదారి వాహనాల రద్దీతో కిటకిటలాడుతోంది. రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ నుంచి హైటెక్ సిటీ సైబర్ టవర్స్ మీదుగా జెఎన్‌టీయూ వరకు ఉన్న నిర్మించిన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు 5-6 ఏళ్ల వ్యవధిలోనే రద్దీని తట్టుకోలేని పరిస్థితికి చేరుకున్నాయి. హైటెక్ -జెఎన్‌టీయూ రోడ్డు మార్గానికి ప్రత్యామ్నాయంగా కూకట్‌పల్లి నుంచి మాదాపూర్ అయ్యప్పసొసైటీ వైపు ఖైత్లాపూర్ వద్ద రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జిని నిర్మించినా ట్రాఫిక్ రద్దీ తగ్గకపోగా మరింత పెరుగుతూనే ఉంది. ఇలా ఈ 2-3 చోట్ల మాత్రమే కాకుండా ఐటీ కారిడార్ పరిధిలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్, కోకాపేట వంటి ప్రాంతాల చుట్టు పక్కల నుంచి రోడ్డు మార్గాలన్నీ వాహనాల రద్దీతోనే నిండిఉంటున్నాయి.



'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్'

సైబరాబాద్‌లో గణనీయంగా పెరిగిన ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులే కాదు... ట్రాఫిక్ పోలీసులు సైతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వివిధ మార్గాల్లో ఎదరువుతున్న ట్రాఫిక్ సమస్యలను ముందుగానే వాహనదారులకు తెలియజేసేందుకు, వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునేందుకు వీలుగా 'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్' పేరుతో అత్యాధునిక సౌకర్యాన్ని ప్రయాణికుల కోసం తీసుకువచ్చారు. రియల్ టైమ్ ట్రాఫిక్ అప్‌డేట్‌లను అందించడానికి ఈ వ్యవస్థను రూపొందించారు. ఇందులో సైబరాబాద్‌లోని ప్రధాన రోడ్లపై ఉండే రద్దీ, మళ్లింపులు, ప్రమాదాలు, మూసివేతలు వంటి అంశాలను వాట్సాప్, గూగుల్ ఆర్‌సీఎస్, ఫ్లాష్ ఎస్ఎంఎస్ ద్వారా వాహనదారులకు తెలియజేసే వ్యవస్థను నిర్వహిస్తున్నారు. ఇది కూడా కొంత మేరకే ఉపశమనం కల్పిస్తోందని వాహనదారులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సైబరాబాద్‌లో వాహనాల రద్దీని తగ్గించేందుకు ఉన్న అవకాశాలను సైబరాబాద్ పోలీసులు ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్నారు.

శ్యాంసుందర్‌కు సన్మాన పత్రం

ఓల్డుబోయినపల్లి, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రేకల శ్యాం సుందర్‌రావు 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నర్సింహ్మయాదవ్ ఆయనను శాలువాతో సత్కరించి సన్మాన పత్రాన్ని అందజేశారు. ఓల్డుబోయినపల్లి డివిజన్‌లోని స్నేహ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ముద్దం పాల్గొన్నారు. కార్యక్రమంలో కే. సుధాకర్‌రావు, సత్య, విద్యాసాగర్, అమృత రావు, విజయ్‌కుమార్, బక్కరెడ్డి, లింగం, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో. రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 17, వంకాయ 23, బెండకాయ 40, పచ్చి మిర్చి 50, బజ్జి మిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 11, బీన్స్ 55, క్యారెట్ 23, గోబి పువ్వు 18, దొండకాయ 35, చిక్కుడు కాయ 50, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 18, దోసకాయ 23, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 65, ఉల్లిపొరక 28, ఉల్లిగడ్డ 26, మామిడి కాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 40, ముల్లంగి 4-5, చిలగడ దుంప 30. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

పేకాట స్థావరంపై దాడి

●8మందిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.27వేల ఆరువందల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి గ్రామంలోని స్కైలీవ్ అపార్టుమెంట్‌లో పేకాటాడుతున్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు దాడి చేసి, 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.27వేల ఆరువందల నగదుతో పాటు ఆన్‌లైన్‌లో ఉన్న రూ.19వేల రెండు వందల రూపాయలు, ఎనిమిది మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశారు.

శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్‌గా ప్రశాంతి

గచ్చిబౌలి, మార్చి31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఉప కమిషనర్‌గా ప్రశాంతి నియమితులయ్యారు. ఆమె ఈనెల 1న బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇక్కడ పనిచేసిన డీసీ ముకుందారెడ్డి రిటైర్ కావడంతో ఈ మేరకు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రశాంతిని శేరిలింగంపల్లికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

విశ్వావసు నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

చందానగర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): శ్రీ తత్వమసి వైద్య, విద్య, ఆధ్యాత్మిక సంస్థ వ్యవస్థాపకులు, జగద్రక్షక శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప ఆలయ గురుస్వామి ప్రసాద్ నూతనంగా తయారు చేసిన క్యాలెండర్‌ను చందానగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం పలువురు ప్రముఖులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఉన్నారు.

'ఎర్లీబర్డ్'తో ఆస్తిపన్ను చెల్లింపు దారులకు రాయితీ

ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి

చందానగర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను చెల్లింపుదారులకు జీహెచ్‌ఎంసీ ఎర్లీబర్డ్ స్కీంతో 5 శాతం రాయితీ ప్రకటించిందని చందానగర్ సర్కిల్-21 ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఏప్రిల్ మాసంలో చెలిస్తే 5శాతం రాయితీ పొందవచ్చని అన్నారు. చెల్లింపులు జీహెచ్‌ఎంసీ సిటిజన్ కేంద్రాల్లో, మీ-సేవ కేంద్రాల్లో, ఆన్‌లైన్‌లో కూడా చెల్లించవచ్చు. ఏప్రిల్ 30 తేదీ వరకు ఇది వర్తిస్తుందని, ఈ అవకాశం ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఉపయోగించుకొని లబ్ధిపొందాలని ఉప కమిషనర్ సూచించారు.


చిన్నారులకు శిక్షణనిస్తున్న నిర్వాహకులు

చందానగర్‌లో బాలవికాస్ కేంద్రం ప్రారంభం

ఖేల్‌కాలనీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): పిల్లలకు నైతిక విలువలు, సంస్కృతి సంప్రదాయాలు తెలుపుతూ విద్యార్థుల్లో అంతర్లీన శక్తిని వెలికితీసి దానిని అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు సత్యసాయి బాలవికాస్ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా చందానగర్‌లోని శిల్పా ఎన్‌క్లేవ్‌లో గల గిరిజ మార్వెల్‌లో నూతన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి చిత్రపటానికి నిర్వాహకులు పూలమాలలు వేసి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కల్పన భాస్కర్ మాట్లాడుతూ, విద్య యొక్క లక్ష్యం కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదని.. నేర్చుకున్న విషయాలను నిజజీవితంలో ఆచరించినప్పుడే సార్థకత చేకూరుతుందన్నారు. నేటి పిల్లలే రేపటి సమాజానికి మార్గనిర్దేశకులుగా మారాలనేదే సంకల్పమన్నారు. ప్రార్థనలు, సామూహిక బృంద గానం, కథలు, సామూహిక కార్యక్రమాలు వాటిపై శిక్షణ పద్ధతులు బాలవికాస్‌లో పాటిస్తారని తెలిపారు. నూతన కేంద్రంలో ప్రతీ ఆదివారం సాయంత్రం4 నుండి 5 వ తేదీవరకు విద్యార్థులకు, చిన్నారులకు వివిధ అంశాలపై శిక్షణనిస్తారని కల్పన భాస్కర్ తెలిపారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని నిలిపివేయాలి

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వీరమల్ల కేశవరావు

హైదర్‌నగర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): హెచ్‌సీయూ భూముల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీరమల్ల కేశవరావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థులను శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. 1974లో స్థాపించిన యూనివర్సిటీ 2300 ఎకరాల విస్తీర్ణంలో ఈ విశ్వవిద్యాలయం 400 ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తూ వేలం పాటకు సిద్ధపడ్డారని, ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడులు చేయించడం అమానుషమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



చలివేంద్రం ప్రారంభిస్తున్న శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జి రవికుమార్

పలుచోట్ల చలివేంద్రాల ప్రారంభం

గచ్చిబౌలి, మార్చి31 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వేసవిలో ప్రజల దాహార్తి తీర్చుకునేందుకు చలివేంద్రాల అవసరం ఉందని శేరిలింగంపల్లి బీజేపీ ఇన్‌చార్జీ ఎం.రవి కుమార్‌యాదవ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ గోపీనగర్, ఆదిత్యనగర్, గుల్‌మొహర్‌పార్కు చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించి ప్రజలకు మజ్జిగ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, సామాజిక వేత్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాటసారులు, కార్మికుల దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఉందన్నారు. వేసవిలో బయటకు వచ్చే సమయంలో నీళ్ల వెంటతెచ్చు కోవాలని, చిన్నారులు, వృద్ధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు వేసవిలో తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రంగనాథస్వామి ఆలయంలో ఉగాది వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శ్రీ రంగనాథస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయదుర్గం, మార్చి31 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ గోపన్‌పల్లి గ్రామంలోని శ్రీ రంగనాథస్వామి దేవాలయంలో విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, రంగనాథస్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ ముదిరాజ్, నాయకులు మంత్రి ప్రగడ సత్యనారాయణ, మారబోయిన రాజుయాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్, అనిల్, శ్రీశైలం, శశాంక్, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

- పరస్పరం ఈద్ ముబారక్
- మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న పలువురు నాయకులు


చిన్నారుల ఆలింగనం


హైదర్‌నగర్ మసీదులో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు


ఇందిరా నగర్‌లో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మిర్యాల ప్రీతమ్


హైదర్‌నగర్ ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనల్లో కార్పొరేటర్ నార్నె, కేపీహెచ్‌బీ పోలీసులు


ముస్లింలతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

చందానగర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలో సోమవారం పలు ఈద్గా, మసీదుల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అపర్ణ హిల్‌పార్కు గార్డినియాలో సీనియర్ నాయకుడు అన్వర్‌షరీఫ్ అధ్వర్యంలో నిర్వహించిన ప్రార్థనలో ఎమ్మెల్యే గాంధీ, శేరిలింగంపల్లి, మియాపూర్ డివిజన్ల కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, మిర్యాల రాఘవరావులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరీ, సోదరీమణులకు ఈద్ ముబారక్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, నాయకులు గౌతమ్‌గౌడ్, సబీర్ షరీఫ్,అషరఫ్ షరీఫ్, మహేందర్ ముదిరాజ్, వీరేశంగౌడ్, సందీప్‌యాదవ్, యశ్వంత్ ఉన్నారు. మిర్యాల రాఘవరావు చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ మిర్యాల ప్రితమ్ ఇందిరానగర్‌లోని మహమ్మద్‌బేగ్, రషీద్, హనీఫ్ ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.


మియాపూర్, హఫీజ్‌పేటలో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో...

హైదర్‌నగర్, మార్చి31 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో మజీద్‌లు, ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎల్లమ్మబండ ఈద్గాలో మైనార్టీ మతపెద్దలతో పాటు యువకులను వారి ఇంటివద్ద కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్లమ్మబండ చౌరస్తాలోని ఈద్గాలో ముస్లింలతో కలిసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హైదర్‌నగర్ ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ పోలీసులు పాల్గొన్నారు.

కొండాపూర్, గచ్చిబౌలిలో..

గచ్చిబౌలి, మార్చి31(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో లింగంపల్లి, కొండాపూర్, మసీద్‌బండ, గచ్చిబౌలి, హఫీజ్‌పేట, ప్రేమ్‌నగర్ వద్ద ఉన్న ఈద్గాల వద్ద ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లింగంపల్లి, తారానగర్, మసీద్‌బండలో ఉన్న మైనార్టీలు, తారానగరలో సీనియర్ నాయకుడు హబీబ్‌మియాను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మియాపూర్‌లో..

మియాపూర్, మార్చి31(ఆంధ్రజ్యోతి): మియాపూర్‌లో డివిజన్‌లో మసీదులు, ఈద్గాలు ముస్లిం సోదరులతో కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బీహెచ్‌ఈఎల్, ఎంఐజీకాలనీల్లో..

ఖేల్‌కాలనీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్, ఎంఐజీకాలనీ, విద్యుత్‌నగర్‌లలోని మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టికె.రాజా అధికార గుర్తింపు కార్మిక సంఘ నేతలు కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంఐజీకాలనీలోని మసీదుల వద్ద డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.


హైదర్‌నగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు


ఎల్లమ్మబండలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్


ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నాగేందర్ శ్రీకాంత్, రఘునాథ్‌రెడ్డి


రంజాన్ శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా గణేష్‌నేత

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- భార్య, ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలు
- బస్సును ఓవర్‌టేక్ చేస్తున్న కారు బైక్‌ను ఢీకొట్టి..


చర్లపల్లిలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం


మృతి చెందిన పుల్లారావు (ఫైల్)

కుషాయిగూడ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): బస్సును ఓవర్ టేక్ చేస్తూ వేగంగా దూసుకు వచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టడంతో బైక్‌పై వెళ్తున్న ఓ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ సంఘటనలో కుటుంబ యజమాని అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యా పిల్లలు తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చర్లపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ బి.రవికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చర్లపల్లిలో నివసించే కొండెపాటి పుల్లారావు(32) ప్రైవేటు ఉద్యోగి. సోమవారం సాయంత్రం భార్య మల్లీశ్వరి(30), కుమారులు రుత్విక్(8), రాజేష్(6)లో కలిసి అశోక్‌నగర్ నుంచి చర్లపల్లి వైపు వస్తున్నాడు. మార్గమధ్యలో చర్లపల్లి నుంచి అశోక్ నగర్ వైపు వెళ్తున్న ఇన్నోవా కారు ముందు ఉన్న బస్సును ఓవర్‌టేక్ చేస్తూ అదుపు తప్పి ఎదురుగా వస్తున్న వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో పుల్లారావు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సులో గాయపడ్డ ముగ్గురినీ గాంధీ ఆస్పత్రికి తరలించగా, ప్రాణాపాయ స్థితిలో వారు చికిత్స పొందుతున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేస్తామని పోలీసులు తెలిపారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కోడి పందాలు ఆడుతున్న ఆరుగురి అరెస్ట్

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలో గల బాల్‌రెడ్డితోటలో కోడిపందాలు ఆడుతున్న ఆరుగురిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రెండు కోళ్లు, కత్తులు, రూ.26,940 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం దేవరయాంజాల్‌లోని ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలోని బాల్‌రెడ్డితోటలో కొందరు కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూడగానే ముగ్గురు పారిపోయారు. ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారంతా ఏపీలోని తణుకు, పాలకొల్లు ప్రాంతాల నుంచి కోళ్లు, కోడికత్తులు కొనుగోలు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది.

పేకాట స్థావరంపై దాడి

- 8 మందిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.27,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవరపల్లి గ్రామంలోని స్కైలీవ్ అపార్టుమెంట్‌లో పేకాటాడుతున్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు దాడి చేసి, 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి నగదుతో పాటు ఆన్‌లైన్‌లో ఉన్న రూ.19,200, ఎనిమిది మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశారు.

సైబరాబ్యాడ్

- ట్రాఫిక్ జామ్‌లతో తీవ్ర ఇక్కట్లు
- నగర నలుమూలల నుంచి ఉద్యోగుల రాకపోకలు



హైదరాబాద్ సిటీ, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): సైబరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని జరుగుతున్న అభివృద్ధిని వికేంద్రీకరించాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా అభివృద్ధి అంటే కేరాఫ్ ఐటీ కారిడార్ అన్నట్లుగా మారింది. హైటెక్ సిటీ అంటే ఐటీ, ఐటీఈఎస్ కార్యాలయాలకు కేంద్రం. కాలక్రమేణా ఐటీ కార్యాలయాకు తోడు వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కార్పొరేట్ సంస్థలు, కార్పొరేట్ ఆస్పత్రులు, స్టార్ హోటల్స్, కార్పొరేట్ విద్యా సంస్థలు, చివరకు ఫార్మా కంపెనీల ప్రధాన కార్యాలయాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే 90 శాతం కార్పొరేట్ కంపెనీల ప్రధాన కార్యాలయాలన్నీ ఐటీ కారిడార్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో 10 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగులు సైబరాబాద్‌కు వచ్చి వెళుతుంటే మిగతా కార్పొరేట్ సంస్థల్లో పని చేసే వారు సైతం లక్షల్లోనే ఉద్యోగాలకు కోసం నగరం నలుమూలల నుంచి ఐటీ కారిడార్‌కు వచ్చివెళుతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ అభివృద్ధి అంటే కేరాఫ్ వెస్ట్ హైదరాబాద్‌గా పేర్కొంటారు. అలాంటి వెస్ట్ హైదరాబాద్ మొత్తం సైబరాబాద్‌లోనే ఉంది. ఇలా అన్ని రంగాల్లో పనిచేసే ఉద్యోగులకు తోడు ఆ ప్రాంతంలో ఉన్న నివాసం ఉండే వారితో సైబరాబాద్‌కు ట్రాఫిక్ ముప్పు ఏర్పడింది. సైబరాబాద్‌లో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నామంటూ ఐటీ ఉద్యోగులు సోషల్ మీడియా వేదికగా ప్రస్తావిస్తూనే ఉన్నారు.

సవాలుగా మారిన మౌలిక వసతుల కల్పన

ఇక్కడ పెరుగుతున్న జనసాంద్రతతో సవాళ్లు ఎదురవుతున్నాయి. అభివృద్ధికి అనుగుణంగా మౌలిక వసతుల కల్పన చేపడితే ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు అవకాశం కలుగుతుంది. కానీ ఇక్కడ ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు నిరంతరం ఒత్తిడికి గురవుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించడానికి అధికారులు కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నా, ట్రాఫిక్ పరంగా లోటే కనిపిస్తోంది. ఉదాహరణకు కోర్ హైదరాబాద్ ప్రాంతం నుంచి ఐటీ కారిడార్‌కు వచ్చేందుకు గత ప్రభుత్వం నిర్మించిన దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జీ ప్రధాన రహదారి వాహనాల రద్దీతో కిటకిటలాడుతోంది. రాయదుర్గం మైండ్ స్పేస్ జంక్షన్ నుంచి హైటెక్ సిటీ సైబర్ టవర్స్ మీదుగా జెఎన్‌టీయూ వరకు ఉన్న నిర్మించిన ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు 5-6 ఏళ్ల వ్యవధిలోనే రద్దీని తట్టుకోలేని పరిస్థితికి చేరుకున్నాయి. హైటెక్ -జెఎన్‌టీయూ రోడ్డు మార్గానికి ప్రత్యామ్నాయంగా కూకట్‌పల్లి నుంచి మాదాపూర్ అయ్యప్పసొసైటీ వైపు ఖైత్లాపూర్ వద్ద రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జీని నిర్మించినా ట్రాఫిక్ రద్దీ తగ్గకపోగా మరింత పెరుగుతూనే ఉంది. ఇలా ఈ 2-3 చోట్ల మాత్రమే కాకుండా ఐటీ కారిడార్ పరిధిలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్, కోకాపేట వంటి ప్రాంతాల చుట్టు పక్కల నుంచి రోడ్డు మార్గాలన్నీ వాహనాల రద్దీతోనే నిండి ఉంటున్నాయి.

'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్'

సైబరాబాద్‌లో గణనీయంగా పెరిగిన ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులే కాదు... ట్రాఫిక్ పోలీసులు సైతం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వివిధ మార్గాల్లో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలను ముందుగానే వాహనదారులకు తెలియజేసేందుకు, వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునేందుకు వీలుగా 'సైబరాబాద్ ట్రాఫిక్ పల్స్' పేరుతో అత్యాధునిక సౌకర్యాన్ని ప్రయాణికుల కోసం తీసుకువచ్చారు.

రియల్ టైమ్ ట్రాఫిక్ అప్‌డేట్‌లను అందించడానికి ఈ వ్యవస్థను రూపొందించారు. ఇందులో సైబరాబాద్‌లోని ప్రధాన రోడ్లపై ఉండే రద్దీ, మళ్లింపులు, ప్రమాదాలు, మూసివేతలు వంటి అంశాలను వాట్సాప్, గూగుల్ ఆర్‌సీఎస్, ఫ్లాష్ ఎస్‌ఎంఎస్ ద్వారా వాహనదారులకు తెలియజేసే వ్యవస్థను నిర్వహిస్తున్నారు. ఇది కూడా కొంత మేరకే ఉపశమనం కల్పిస్తోందని వాహనదారులు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సైబరాబాద్‌లో వాహనాల రద్దీని తగ్గించేందుకు ఉన్న అవకాశాలను సైబరాబాద్ పోలీసులు ప్రత్యేకంగా అధ్యయనం చేస్తున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు


ఆలింగనం చేసుకుంటున్న చిన్నారులు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లలో రంజాన్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో పాల్గొన్న పలు పార్టీల నాయకులు ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయా ప్రాంతాల్లోని ఈద్గాలలో ముస్లిం సంక్షేమ సంఘాల సభ్యులు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా ఆయా ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


బాచుపల్లిలో మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, కొలన్ శ్రీనివాస్ రెడ్డి


ప్రార్థనల్లో పాల్గొన్న జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కె.జగన్


ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి


దుండిగల్ ఈద్గా మైదానంలో వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతున్న మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కిషోర్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, హాజీ, ముస్లిం సోదరులు


ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఐలయ్యగౌడ్


విజయనగరం కాలనీ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


రంగారెడ్డినగర్‌లో మైనారిటీ నాయకులు గౌసుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్

భక్తి శ్రద్ధలతో రంజాన్

జీడిమెట్ల, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రంజాన్ పర్వదినాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి సూరారంకాలనీ అరవై గజాల్లోని మజీద్‌లో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట ప్రాంతంలో నిర్వహించిన ప్రార్థనల్లో కార్పొరేటర్ కె.జగన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్, జైహింద్ పాల్గొన్నారు.


ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న మత పెద్ద, ముస్లింలు


మల్లంపేటలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ


మత పెద్దలతో ఈద్గా నమాజ్ అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ మొయినుద్దీన్, అబీద్, జహంగీర్


కాలనీవాసులతో మాట్లాడుతున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

నిజాంపేట్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీ మారుతీ ఎలైట్ వాసులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని గతవారం క్రితం కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లారు. సోమవారం పర్యటించిన నాయకులు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎలైట్ కాలనీ వాసులు ఉన్నారు.


గాంధీనగర్ నుంచి బస్టాప్‌కు వెళ్లే రహదారిలో చెత్త

కుప్పలు తెప్పలుగా చెత్త

● పట్టించుకోని ఐలా అధికారులు

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్ పారిశ్రామికవాడ రహదారుల్లో ఎక్కడ చూసినా చెత్తనే దర్శనమిస్తోంది. ఈ రహదారుల గుండా ప్రయాణించే ప్రయాణికులు, పాదచారులు ముక్కుమూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఇలా చెత్త పేరుకుపోతుందని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రహదారిపై చెత్తను తొలగించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

ఆస్తి పన్ను వసూళ్లలో టార్గెట్ దాటిన జంట సర్కిళ్లు

● ఉన్నతాధికారుల ప్రశంసలు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం


గాజులరామారం సర్కిల్ కార్యాలయం

కుత్బుల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తిపన్ను వసూళ్లలో గ్రేటర్ హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్లు రికార్డు సృష్టించాయి. పెరిగిన నివాసాలతో పాటు పన్నులను బేరీజు వేసుకుని ఉన్నతాధికారులు టార్గెట్‌ను విధించారు. ఆ టార్గెట్‌ను పూర్తి చేసేందుకు అధికారులు, సిబ్బంది పనిలో నిమగ్నమై పూర్తి చేయడం జరుగుతుంది. కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల ఉప కమిషనర్లు నర్సింహ, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది ఉన్నతాధికారులు విధించిన టార్గెట్ కంటే ఎక్కువగా పన్నులను రాబట్టి ప్రశంసలు అందుకుంటున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో గత సంవత్సరం రూ. 51.61 కోట్లను వసూలు చేశారు. ఈ యేడాది 66281 నివాసాలు, పరిశ్రమలుండగా రూ.54.36 కోట్లను టార్గెట్‌గా పెట్టుకున్నారు. సమన్వయంతో పని చేసిన అధికారులు, సిబ్బంది రూ.56.55 కోట్లను సోమవారం సాయంత్రం 4 వరకు వసూలు చేశారు. అర్ధరాత్రి వరకు మరింత పెరిగే అవకావముంది. టార్గెట్‌ను అధిగమించి రూ.2.19 కోట్లను ఎక్కువగా వసూలు చేశారు. అదేవిధంగా గాజులరామారం సర్కిల్‌లో 53,394 నివాసాలుండగా గత సంవత్సరం రూ.32.29 కోట్లను వసూలు చేయగా ఈ సంవత్సరం రూ.35.04 కోట్ల టార్గెట్‌ను పెట్టారు. సోమవారం ఉదయం వరకు రూ.37.12 కోట్లను వసూలు చేశారు. టార్గెట్ కన్నా రూ.2.08 కోట్లను అధికంగా వసూలు చేశారు. ఈ జంట సర్కిళ్ల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆస్తిపన్ను వసూళ్లలో టార్గెట్‌కు మించి వసూలు చేయడంపై పట్ల ఉన్నతాధికారులు అభినందించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

దంచికొడుతున్న ఎండలు.. నిర్మానుష్యంగా రోడ్లు


ఖాళీగా దర్శనమిస్తున్న ఐడీపీఎల్ నుంచి రంగారెడ్డినగర్ వైపు వెళ్లే రోడ్డు

కుత్బుల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రోజు రోజుకు ఎండల తీవ్రత అధికమవుతోంది. భానుడి భగభగలతో ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్నారు. సోమవారం వేడిమి అధికంగా నమోదు కావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు ఇంటి నుంచి బయటకు రాలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఉన్న వారు తప్ప ఎవరూ బయటకు రాకపోవడం కన్పించింది. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఐడీపీఎల్ చౌరస్తా నుంచి రంగారెడ్డినగర్ వైపు వెళ్లే రోడ్డుతో పాటు జగద్గిరిగుట్ట నుంచి ఐడీపీఎల్‌కు వచ్చే రోడ్డుపై వాహనదారులు లేక ఖాళీగా దర్శనమిచ్చాయి. అత్యవసరమైతే తప్ప ప్రజలకు బయటకు వెళ్లొద్దని, ఎండ వేడిమి వల్ల అనారోగ్యాలకు గురికావొద్దని వైద్యులు సూచిస్తున్నారు.


షాపూర్‌నగర్ ఈఎస్ఐ చౌరస్తాలో ఇష్టానుసారంగా వెళ్తున్న వాహనదారులు


కుత్బుల్లాపూర్ చౌరస్తాలో రెడ్ సిగ్నల్ ఉన్నప్పటికీ వెళ్తున్న ఓ మహిళ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : సైబరాబాద్ కమిషనరేట్ పరిధి జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనదారులు నిబంధనలు పాటించడంలేదు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి సిగ్నళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అయితే వాహనదారులు నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వెళ్తున్నారు. జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనదారులు ఎక్కువగా రాకపోకలు సాగించే గండిమైసమ్మ, షాపూర్‌నగర్, ఐడీపీఎల్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం చౌరస్తాలున్నాయి. అయితే షాపూర్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి సిగ్నల్‌లో వాహనదారులు నిబంధనలను పాటించడం లేదు. షాపూర్‌నగర్ నుంచి జగద్గిరిగుట్ట, గాజులరామారం వైపు వెళ్లే వాహనదారులకు గ్రీన్ సిగ్నల్ పడిన సమయంలో చింతల్ నుంచి షాపూర్‌వైపు వచ్చేవారు రెడ్ సిగ్నల్ ఉన్నప్పటికీ వేగంగా వెళ్లిపోతున్నారు. అదేవిధంగా ఉషోదయ టవర్స్ నుంచి గాజులరామారం వెళ్లే వాహనదారులు జీడిమెట్ల పీఎస్ వద్ద యూటర్న్ తీసుకుని వెళ్లాలి. కానీ పెట్రోల్ బంక్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా రోడ్ క్రాస్ చేసి వెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద సిగ్నళ్లను ఏమాత్రం పట్టించుకోకుండా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలుపుతున్నారు.

నిఘా పెడతాం

ఈ విషయంపై జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. ప్రధాన చౌరస్తాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తాం. నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పిస్తాం. ఉన్నతాధికారుల సూచన మేరకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

కారు ఢీ.. వ్యక్తి మృతి

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జార్ఖండ్‌కు చెందిన మహేందర్ చౌదరి(34) 20 రోజుల క్రితం ఉపాధి కోసం కొంపల్లి మున్సిపల్‌లోని గార్డెన్ హౌసింగ్ సొసైటీ సమీపంలో నివాసం ఉంటూ, మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఆదివారం తన స్నేహితుడు లాలూచౌదరితో కలిసి సరుకులు తీసుకురావడానికి కొంపల్లికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లడానికి జాతీయ రహదారి దాటుతుండగా ఓ కారు మేడ్చల్ నుంచి సుచిత్రా వైపు అతివేగంగా వచ్చి మహేందర్‌చౌదరిని ఢీకొంది. దీంతో తలకు తీవ్ర గాయాలై, రక్త రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్నేహితుడు లాలూచౌదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

పేకాట స్థావరంపై దాడి

● 8 మందిపై కేసు నమోదు

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.27వేల ఆరువందల నగదును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరపల్లి గ్రామంలోని స్కైలీవ్ అపార్టుమెంట్‌లో పేకాటాడుతున్న సమాచారాన్ని అందుకున్న పోలీసులు దాడి చేసి, 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.27వేల ఆరువందల నగదుతో పాటు ఆన్‌లైన్‌లో ఉన్న రూ.19వేల రెండు వందల రూపాయలు, ఎనిమిది మొబైల్ ఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశారు.

ఆహ్లాదాన్ని పంచుతున్న పూల మొక్కలు


సుచిత్ర నుంచి కొంపల్లి వెళ్లే రోడ్డులో ఆహ్లాదాన్ని పంచుతున్న పూల మొక్కలు

కుత్బుల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని రహదారుల పక్కన నాటిన మొక్కల్లో ఓ రకమైన మొక్క తెల్లని పూలను పూస్తూ ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. చింతల్ నుంచి షాపూర్‌నగర్ వెళ్లే రోడ్డు హెచ్ఎంటీ పరిశ్రమ సమీపంలో, సుచిత్ర నుంచి కొంపల్లి వెళ్లే రోడ్డు పక్కన తెల్లని పూలతో ఆహుతులను కట్టిపడేస్తున్నాయి. అయితే ఈ మొక్కలకు ఆకులు లేకుండా కేవలం పూవ్వులే పూయడం విశేషం.

తవ్వారు.. వదిలేశారు


గుంతను పూడ్చకుండా వదిలేసిన దృశ్యం

కుత్బుల్లాపూర్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్‌లో జలమండలి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. కాలనీలోని సురేందర్‌రెడ్డి గార్డెన్ వెనుక గల రెండో రోడ్డులో తాగునీరు పైప్‌లైన్ నుంచి లీకవుతోంది. స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయగా మరమ్మతు చేయించారు. అయితే నాలుగు రోజులవుతున్నా మరమ్మతు చేసిన ప్రాంతంలో గుంతను పూడ్చకుండా వదిలేశారు. ఇరుకైన రోడ్డు కావడంతో వాహనదారులు, పాదచారులు రాత్రిపూట అటుగా వెళ్తూ ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

జీడిమెట్ల డిపోలో డయల్ యువర్ డీఎం

జీడిమెట్ల, మార్చి 31(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల డిపోలో ఏప్రిల్ 1 సాయంత్రం 4 నుంచి 5 వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలో ప్రయాణికులు ఉన్న ఎదుర్కొంటున్న ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలకు సంబంధించి సలహాలు, సూచనలను 9959226150కు ఫోన్‌లో తెలియచేయాలని కోరారు.

కోడి పందాలు ఆడుతున్న ఆరుగురి అరెస్ట్


పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు

పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలో గల బాల్‌రెడ్డితోటలో కోడి పందాలు ఆడుతున్న ఆరుగురిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రెండు కోళ్లు, కత్తులు, రూ.26,940 నగదు, ఏడు సెల్‌ఫోన్లు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం దేవరయాంజాల్‌లోని ఎంపీ ఈటల రాజేందర్ ఫామ్‌హౌజ్ సమీపంలోని బాల్‌రెడ్డితోటలో కొందరు కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందగా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూడగానే ముగ్గురు పారిపోయారు. ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారంతా ఏపీలోని తణుకు, పాలకొల్లు ప్రాంతాల నుంచి కోళ్లు, కోడికత్తులు కొనుగోలు చేసినట్టు పోలీసుల విచారణలో తేలింది.

శుభాకాంక్షలు



ఉగాదిని పురస్కరించుకొని మాజీమంత్రి కేటీఆర్‌ను కలిసిన ఉద్యమ నాయకులు బీఆర్ఎస్ నేతలు మాధవరెడ్డి, బాల్‌రాజ్, సాయి, సమ్మయ్యలు శుభాకాంక్షలు తెలిపారు.

- పేట్‌బషీరాబాద్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి)